నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
సోమవారం 2 జనవరి 2023



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరంలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన ఉత్సాహంతో పార్టీ ప్రతిష్ట కోసం పనిచేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



పెరిగిన వేరుశనగ సాగు

- ఆరుతడి పంట వేరుశనగపై ఆసక్తి
- ఖరీఫ్ కంటే పెరిగిన సాగు
- నాసిరకం విత్తనాలు
- ప్రకృతి వైరీత్యాలతో రైతు కాక వికలం

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో ఐదు లక్షల ఎకరాల వేరుశనగ సాగు అవుతుంది. ఒక నాగర్ కర్నూల్ జిల్లాలోనే రెండున్నర లక్షల వేరుశనగ పంట సాగు అవుతుంది. తెలంగాణలోని నాణ్యవంతమైన వేరుశనగ దిగుబడి వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లాలో నాణ్యవంతమైంది గా ఉంటుంది. మార్కెట్ వ్యవస్థ కల్పించి రైతులను ఆదుకోవాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో యాసంగి సీజన్లో రికార్డు స్థాయిలో వేరుశనగ పంటను సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. అధికారుల లెక్కల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా యాసంగిలో గతేడాది2.5 లక్షల ఎకరాల్లో సాగు ఉండగా ఈ సారి 3.5 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేసేందుకు రై ఖరీఫ్లు సన్నద్ధం అవుతున్నారు. వీటిలో దాదాపుగా రెండు లక్షల ఎకరాల వరకు కేవలం వేరుశనగ పంటనే సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

వేరుశనగ పంటకు నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలో నాణ్యమైన పంటగా పేరుగాంచడంతో ధరలు కూడా అధికంగా లభిస్తున్నాయి.దేశంలోనే కాకుండాఅంతర్జాతీయ మార్కెట్‌లో కూడా వ్యాపారస్తులు నాగర్‌కర్నూల్ వనపర్తి ప్రాంతాలకు చేరుకొని వేరుశనగను కొనుగోలు చేస్తున్నారు.ఇక్కడ పండించే వేరుశనగలు నాణ్యతగా ఉండడం,వేరుశనగ గింజల్లో అఫ్లాట్కోక్సిన్ శిలేంద్ర శాతం చాలా తక్కువగా ఉండడం వల్ల వీటి నుంచి నాణ్యత గల నూనె మంచి పోషక పదార్థాలు లభిస్తున్నాయి. దీంతో ఈ ప్రాంతాల్లో పండించే వేరుశనలకు బాగా డిమాండ్ లభిస్తుంది. నాణ్యత గల వేరుశనగలను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు అధిక ధరలు వెచ్చిస్తున్నారు. అధికంగా ధరలులభించడంతో రైతులు వేరుశనగ



పంటలను సాగు చేయడానికి సన్నద్ధమవుతున్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటికే వానకాలంసీజన్లో సాగు చేసిన పత్తి, వరి పంటల కొనుగోళ్లకు జరుగుతున్నాయి. నెల ఆఖరు వరకు కొనుగోళ్ళు పూర్తిగా ముగిసే అవకాశాలు ఉన్నాయి. యాసంగిలోరైతులు వేరుశనగ పంటలను,వరి పంటలను సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో చూసుకున్నట్లైతే యాసంగి సీజన్ లో 2016లో 1,30,000 ఎకరాలు, 2017లో లక్ష 72,000 ఎకరాల్లో, 2018లో 1.50 లక్షల ఎకరాల్లో,2019లో 2.25 లక్షలఎకరాల్లో, 2020లో 3 లక్షల ఎకరాల్లో,2021లో 2.55 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేయగా ఈ ఏడాది మాత్రం 3.5 లక్షల ఎకరాల్లోసాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. వీటితోపాటుగా వరి పంటను కూడా సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నట్టుగా తెలుస్తుంది.గత ఎడాది 2.5 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు జరిగింది. ఇందులో అత్యధికంగా వేరుశనగ ఆ తర్వాత వరి, మినుములు, మొక్కజొన్న లాంటి పంటలు సాగయ్యాయి. ఈసారి కూడా అవే పరిస్థితిలో పునరావతమయ్యే అవకాశం ఉండగా అధికారులు అంచనా వేస్తున్నారు.2016 నుంచి ప్రతి సీజన్ లోను పంటలను సాగు పెరుగుతూ వస్తుంది 2016లో కేవలం 1.30 లక్షల ఎకరాల్లో సాగుండగా గత ఏడాది 2.5 లక్షల ఎకరాలకు చేరితే ఈసారి దాదాపుగా 3.50 లక్షల ఎకరాలకు సాగు జరుగుతుందని అధికారులు అంచనా వేశారు.వీటిలో దాదాపుగా 2.50 లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగుకు అంచనా.

ప్రభుత్వ సహకారం అంతంత మాత్రమే

ఉమ్మడి జిల్లాలో ఆరుతడి పంటలపై రాష్ట్ర ప్రభుత్వ సహకారం అంతంత మాత్రమే ఉంది. ఆరుతడి పంటలలో అత్యధికంగా వేరుశనగ సాగుతుంది. ఆ స్థాయిలో ప్రభుత్వ సహకారం అందడం లేదు. ప్రధానంగా వేరుశనగ సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. సకాలంలో విత్తనాలు లేకపోవడంతో ఇతర రాష్ట్రాలు నుండి వేరుశనగ విత్తనాలు కొనుగోలు చేశారు. ముఖ్యంగా సబ్సిడీ ఎరువులు పంట రుణాలు సింక్లర్ పరికరాలను అందివ్వడంలో పాలకులు వైఫల్యం చెందారు. తక్కువ నీటితో సాగ అయ్యే అవకాశమ్ ఉన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్ప్రింక్లర్ ఇరిగేషన్ విధానాన్ని ద్వారా సాగు చేసుకోవడానికి రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

ఖరీఫ్ ముగిసింది యాసంగి మొదలైంది. రెండు సీజన్లో వరి పత్తి తర్వాత అత్యధికంగా సాగు చేసే పంట వేరుశనగ. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వేరుశనగ పంట యాసంగికి అనుకూలంగా ఉంటుంది. ఈ పంట నాగర్‌కర్నూల్,వనపర్తి, నారాయణపేట, జిల్లాలో అత్యధికంగా సాగు అవుతోంది.వేరుశనగ పంటకు నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలో నాణ్యమైన పంటగా పేరుగాంచడంతో ధరలు కూడా అధికంగా లభిస్తున్నాయి.దేశంలోనే కాకుండాఅంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని చెప్పవచ్చును.





వేరుశనగ సాగుకు ప్రభుత్వం సహకరించాలి

జిల్లా ప్రజలు వ్యాపార పంటతో పాట ఆహార పంటలను సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. రైతులు ఆసక్తి చెప్తున్న వేరుశనగ పంట సాగుకు ప్రభుత్వ సహకారం ఇవ్వడం లేదు. సాగుకు ప్రభుత్వం అందించాల్సిన సహకారం లేకపోవడంతో రైతులు వేరుశనగ పంట సాగుపై ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వేరుశనగ సాగు పట్ల యాంత్రీకరణ విధానాన్ని అమలు చేసి లాభదాయకమైన దిగుబడి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

బాల్ రెడ్డి ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి వనపర్తి



గ్రౌండ్ అంతా చెత్తమయం ?

- మ్యూజికల్ నైట్ పేరుతో విచ్చలవిడితనం
- ఇబ్బంది పడిన ప్రజలు
- గ్రౌండ్ శుభ్రం చేయించిన కాంగ్రెస్ నాయకులు

నవ తెలంగాణ- జడ్చర్ల

మ్యూజికల్ నైట్ పేరుతో అర్ధరాత్రి వరకు కాలేజి గ్రౌండ్ లో చిందులు వేసి మద్యం, ఇతర చెత్తను గ్రౌండ్ లో వేయడంతో ఉదయం గ్రౌండ్ కు వెళ్లిన చిన్నారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే.. కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనిరుద్ రెడ్డి ఇటీవల జడ్చర్ల పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ లో మ్యూజికల్ కొంతమంది కళాకారులను పిలిపించి అలరించారు. కార్యక్రమం అందర్నీ ఆకట్టుకున్న కూడా పట్టణ ప్రజలను నిత్యం గ్రౌండ్ కి వెళ్లి





చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యక్రమ ఏర్పాటుకు ముందు రెండు రోజులు, కార్యక్రమం అయిన మరుసటిరోజు గ్రౌండ్ లో మందు బాటిళ్లు, వచ్చిన వారు వేసిన చెత్త చెదారం నడుమ చిన్నారులు వ్యాయామం చేయడానికి ప్రజలు వాకింగ్ చేసేందుకు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. దింతో కొందరు గ్రౌండ్ పరిస్థితి విలేకరుల దృష్టికి తీసుకు రావడంతో అధికాస్త సోషల్ మీడియాలలో హల్చల్ చేయగా వెంటనే కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రౌండ్ శుభ్రం చేయిస్తున్నానని అక్కడికి చేరుకున్నారు. కానీ అప్పటికే స్థానిక మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షైక్ తమ సిబ్బందితో గ్రౌండ్ శుభ్రం చేయమని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. ఇది ఇలా ఉంటె పట్టణంలో మ్యూజికల్ నైట్ పేరుతో హంగామా చేసి ప్రజల మధ్య పెరుతెచ్చుకెందుకు అనిరుద్ రెడ్డి చేసిన పని విమర్శలకు దారితీసిందని కందరు విమర్శిస్తున్నారు. ఇది ఇలా ఉంటే సామాన్యుడు రోడ్డు పై చెత్త వేస్తే 500రూపాయల జరిమాన వేసే మున్సిపల్ అధికారులు మరి కాంగ్రెస్ పార్టీ నాయకుడు చేసిన పనిని సమర్థిస్తారా లేక ఆయనకు ఫైన్ వేసి తమ నిబ్బద్ధతను చాటుకుంటారా వేచిచూడాలి.

కూడు పెట్టని కులవృత్తి

- అంతా ప్లాస్టిక్ మహిమ.
- ఈత బరుగు దొరకక..
  కర్నూలు నుండి తెచ్చుకుంటున్నాం.

మహబూబ్‌నగర్ జిల్లాలో ఎరుకలి బతుకులు దుర్భరంగా కొనసాగుతూ జీవోనోపాధి కోల్పోతున్నామని ఎరుకలి కులాలకు చెందిన వృత్తిదారులు వాపోయారు.

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలంలో మోతీగనాపూర్, ఉడిత్యాల, సూరారం,పెద్ద రేవెల్లి, రాజాపూర్, పలు గ్రామాల కులవృత్తుల వారు ఇక్కడ వెంచర్లు అధికంగా చేయటంతో ఉన్న ఈత చెట్లు కల్లు కోసం అధికంగా చెట్లు చనిపోవడంతో ఈతబరుగు దొరకక పోవడంతో కర్నూలు జిల్లా నుండి తీసుకురావాల్సిన పరిస్థితి నెలకొన్నదని వారన్నారు.ప్రస్తుతం దేశంలో రాష్ట్రంలో ప్లాస్టిక్ మహిమ పెరిగి పోవడంతో కులవృత్తులు కుంటు పడుతున్నాయని ఎరుకలి వాళ్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అధిక ధరలకు గీత బరుగు తీసుకొచ్చి వాటికి తగినంత అల్లుతూ



అమ్ముకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్లాస్టిక్ వస్తువులు పెరగటంతో అనేక కుల వృత్తులు కుంటుపడి పోతున్నాయి .దీంతో కులవృత్తి దారులు ఇతర పరిశ్రమలకు కూలీలుగా వెళ్లి విధులు నిర్వహించు కుంటున్నట్లు కూడా తెలిపారు. కుమ్మరి, కమ్మరి, చాకలి, వడ్రంగి,పలుకుల సంఘాలు ప్రభుత్వం ఆదుకోక పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.

పంచాయతీ భవనంలోనే అంగన్వాడీ కేంద్రం

- గిరిజన తండాలలో సొంత భవనాలు లేవు
- ఇబ్బందులు పడుతున్న సర్పంచులు

నవతెలంగాణ -బాలనగర్

తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి గిరిజన తండాలలో అంగన్వాడి సెంటర్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో కొనసాగుతున్నప్పటికీ కొన్ని గిరిజన తండాలలో సొంత భవనాలు లేక అద్య భవనాలు దొరకక గ్రామపంచాయతీ కార్యాలయంలోనే అంగన్వాడీ కేంద్రం కొనసాగుతుందని ప్రజలు తెలిపారు.

బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలున్నాయి. గిరిజన తండాలలో సొంత భవనాలు లేక అంగన్వాడీ కేంద్రం పంచాయతీ భవనంలోనే కొనసాగుతుంది. తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి గిరిజన తండాలలో అంగన్వాడి సెంటర్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో కొనసాగుతున్నప్పటికీ కొన్ని గిరిజన తండాలలో సొంత భవనాలు లేక అద్య భవనాలు దొరకక గ్రామపంచాయతీ కార్యాలయంలోనే అంగన్వాడీ కేంద్రం కొనసాగుతుంది. వారానికి ఒకసారి సర్పంచ్ సమావేశం ఉన్నప్పుడు అంగన్వాడీ కేంద్రానికి సెలవు పెట్టారు .ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రం మొక్కుబడిగా సాగుతుందన్నారు. బాలానగర్ మండల పరిధిలోని జీడిగుట్ట తండాలో గ్రామపంచాయతీ భవనం అంగన్వాడీ కేంద్రం ఒకే రూమ్‌లో ఉండటంతో పిల్లలు ఉపాధ్యాయురాలు రాకపోవడంతో ఆయా చెట్టు కింద కూర్చొని కాలం గడుపుతున్నారు.



గుత్తికూలీల అవస్థలు ?

- బాలానగర్లో గుత్తి కూలీలు.
- జీవనోపాధి లేక కూలికి వచ్చాం.
- కాంట్రాక్టర్ చేతి కింద పనులు చేస్తున్నాం.
- కూలీ ఎంత అనేది తెలియదు.

నవతెలంగాణ- బాలానగర్.

బాలానగర్ మండల పరిధిలోని వివిధ కంపెనీలలో అనంతపురం జిల్లా గుత్తికి చెందిన వలస కూలీలు పలువు గుట్టలో కనిపించింది. నవ తెలంగాణ విచారించగా అనంతపురం జిల్లా గుత్తి నివాసం అక్కడ పనులు లేక కాంట్రాక్టర్ చేతి కింద మైనింగ్ కంపెనీలో పలుగురాళ్లలో మండుటెండల్లో పనులు చేసుకుంటూ జీవనోపాధి చేస్తున్నామని తెలిపారు .అక్కడ సూపర్‌వైజర్ కానీ కాంట్రాక్టర్ గాని ఎవరు ఉండరని తెలిపారు. వీరే టన్ను పలుగురాళ్ళు ఏరి కుప్పలు కట్టడంతో వారానికి ఒకసారి



పలుకు రాళ్లు టిప్పర్ లోడ్ అయిన తర్వాత తమకు చేతికి డబ్బులు వస్తాయని కూలీలు తెలిపారు. చేతులకు బ్లౌజులు, నిలువ నీడ లేదు, తాగడానికి నీళ్ల లేవు. అయినా పని తప్పడం లేదని కూలీలు తెలిపారు. బాలానగర్ మండల పరిధిలోని వివిధ పరిశ్రమలలో మహారాష్ట్ర. బీహార్, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలు కాంట్రాక్టు పద్ధతి పైన పనులు నిర్వహిస్తున్నారు. పరిశ్రమ యజమాని తన కాంట్రాక్టర్ డబ్బులు తీసుకొని తమ కమిషన్ పట్టుకొని కూలీలకు డబ్బులు అందచేస్తారని కూలీలు తెలిపారు.ఉండడానికి పనిమాత్రం రోజువారీగా చేయాల్సి ఉంటుందని కూలీలు తెలిపారు.

కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం జక్లేర్‌లో ఆదివారం డ్రాగన్ షోటోకాన్ కరాటే ఇండియా నిర్వహించినటువంటి బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభా చాటినట్లు మహబూబ్‌నగర్ జిల్లా అర్బన్ అధ్యక్షులు, సీనియర్ కరాటే మాస్టర్ ఎస్‌కే. మోసిన్ తెలిపారు. డ్రాగన్ షోటోకాన్ కరాటే డు ఇండియా ఫౌండర్ సాలం బిన్ ఉమర్ ఆధ్వర్యంలో బెల్టు గ్రేడింగ్ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో మహబూబ్‌నగర్‌కు చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. వీరిలో 10 మంది ఎల్లో బెల్ట్,ఇద్దరు గ్రీన్ బెల్ట్, ఇద్దరు ఆరెంజ్ బెల్ట్, ఒకరు బ్లూ బెల్ట్ సాధించినట్లు తెలిపారు. బెల్టులు సాధించిన విద్యార్థులను డ్రాగన్ షోటోకాన్ కరాటే డు ఇండియా సాలం బిన్ ఉమర్,చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, సెక్రటరీ షేక్ అబ్దుల్‌సలాం, హైదరాబాద్‌అధ్యక్షులు అర్పుత్ అభినందించారు.కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అర్బన్ అధ్యక్షులు మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ కమిషన్ నియమించాలి :టీఎస్ యూటీఎఫ్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

వేతన సవరణ పూర్తి అయ్యి ఐదు సంవత్సరాలు పూర్తికావస్తున్నందున వెంటనే నూతన వేతన సవరణ పీఆర్సీ కమిషన్ నియమించాలని జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేష్,కె.రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకల జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేష్,కె.రవికుమార్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్లు లేక ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన చదువు అందడం లేదన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం మీనామేశాలు లెక్కించకుండా ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్ ను విడుదల చేయాలని కోరారు. ఖాళీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి జూన్ నెలలోపు కొత్త నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలలో అన్ని సబ్జెక్టుల పరీక్షల ప్రశ్నపత్రంలో ఇంటర్నల్ ఛాయిస్ అన్ని విభాగాలలో ఇవ్వాలని ఫీజికల్ సైన్సు,బయోలజికల్ సైన్సు పరీక్షలను ఒకే రోజులో కాకుండా వేరువేరు రోజులలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాలకు మరియు మండల జిల్లా బోధన అభ్యసన టిఎల్ఎం మేళాల నిర్వహణకు ప్రత్యేకంగా నిధులను విడుదల చేయాలని టీచర్స్ గ్రాండ్ ను ఇవ్వాలని కోరారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలకు స్వచ్ఛ కార్మికులను నియమించి పాఠశాల పరిశుభ్రతకు సహకరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సీనియర్ నాయకులు ఎస్ కిష్టయ్య హాజరై నూతన సంవత్సర వేడుకల కేకును కట్ చేసి అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, ఆర్ నరసింహులు, జిల్లా కోశాధికారి వీ భాస్కర్,జిల్లా కార్యదర్శులు కనకమ్మ, అజయ్,మన్యం, సుదర్శన్, కిస్ట్య నాయక్,కృష్ణయ్య వెంకటయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శివరాజ్ గౌడ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వెంకటస్వామిని పరామర్శించిన జర్నలిస్టులు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

శుక్రవారం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మెట్రో ఈవినింగ్ స్టాఫ్ రిపోర్టర్ వెంకటస్వామిని ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన దళిత ఫోరం జర్నలిస్టు నాయకులు పరామర్శించారు.నాగర్ కర్నూల్ నుండి తాడూరు మండలం నెల్లికుదురు వెళుతుండగా మార్గమధ్యంలో గుంత కోడూరు దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే అతన్ని అంబులెన్స్ ద్వారా నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుండి ండి మహబూబ్నగర్లోని నేహా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో ఎడమ భుజం చీలమండ దగ్గర బొక్క విరిగింది. శనివారం అతనికి నేహా ఆస్పత్రి ప్రధాన డాక్టర్ విజయకాంత్ పలు శాస్త్ర చికిత్సలు చేసి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ పరిపూర్ణం వార్తా తరంగాలు స్టాపర్ కిషోర్ జనం సాక్షి స్టాపర్ సందు యాదగిరి సూర్య పత్రిక రిపోర్టర్ సందడి రవీందర్ రెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో అనేక ఒడిదుడుకలు వస్తుంటాయి. చిన్న చిన్న ఘటనలకే మానసికంగా కుంగిపోరాదని అతనికి భరోసా ఇచ్చారు.

' ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు '



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని రాష్ట్ర బీసీ స్టడీసర్కిల్ మాజీ డైరెక్టర్ మహ్మద్ ఖాజా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎం ఫంక్షన్ హాల్లో తాజే దక్కన్ ఎడ్యుకేషన్ కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు సలీం నవాబ్ అధ్యక్షతన గ్రూప్-4 ఉద్యోగాల పరీక్షపై ఆదివారం యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా మహ్మద్ ఖాజా హాజరై యువతకు గ్రూప్-4 పరీక్షపై అవగాహన కల్పించారు. గ్రూప్-4 పరీక్షపై అందజేస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రూప్-4 ఉర్దూలో పరీక్ష రాసేవారికి ప్రత్యేకంగా ఉర్దూ మీడియంలో స్టడీ మెటీరియల్ను రూపొందించడం. జరిగిందన్నారు. ఉద్యోగాల పరీక్షలకు చాలా పోటీ ఉంటుందని, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో చదవాలని కోరారు. తాజే దక్కన్ ఎడ్యుకేషన్ కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు సలీం నవాబ్ మాట్లాడుతూ తమ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళలు బాలికలకు టైలరింగ్, బ్యూటిషియన్ కోర్సులతోపాటు బేసిక్ కంప్యూటర్ కోర్సుపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో గ్రూప్-4 పరీక్షపై ఉచిత శిక్షణా తరగతులను ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. గ్రూప్-4 పరీక్షపై ఈనెల 8వ తేదీన పాసాబ్ గుట్ట చౌరస్తాలోగల అల్ నూర్ స్కూల్లో స్క్రీనింగ్ టెస్ట్, నిర్వహిస్తామని, ప్రతిభ కనబరిచి వారికి ఉచిత శిక్షలు అందజేస్తామని తెలిపారు. గ్రూప్-4 శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులకు ఉచితంగా ఉర్దూ మెటీరియల్ అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు సయ్యద్ ఖలీల్, ఉప కార్యదర్శులు అన్వర్ పాషా, మహ్మద్ మక్బూల్, అహ్మద్ సనా, కోచింగ్ కోఆర్డినేటర్లు మన్సూర్ అలీ ఖాన్. తల్లీ హుస్సేన్, జమీల్ అహ్మద్ తోపాటు మైనార్టీ సంఘాల ప్రతినిధులు మోసిన్ ఖాన్, హఫిజ్ ఇద్రీస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
సోమవారం 2 జనవరి 2023



నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

నవతెలంగాణ - చిన్నంబావి

చిన్నంబావి మండల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. నూతన సంవత్సర సందర్భంగా మండల జర్నలిస్టులు అందరు కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అనంతరం నూతన ప్రెస్ క్లబ్ కమిటీనీ ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా పెరుమాళ్ళశ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ఆర్ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కర్నాకర్, బాబు, ప్రధాన కార్యదర్శి రాకేష్, సహాయ కార్యదర్శి శ్రీకాంత్, పెరుమాళ్ళ తిరుపతి, కోశాధికారి మణినాయుడు, గౌరవ సలహాదారులుగా ఆంజనేయులు, భాను ప్రకాష్, రవి, యుగంధర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లు స్వామి, చెన్నయ్య, బాలరాజుల 15 మందినీ సభ్యులుగా ఎన్నుకున్నారు.



ప్రారంభించారు.. వదిలేశారు

- లక్ష్యం ప్రభుత్వం నిర్లక్ష్యం
- ప్రభుత్వం అస్తవ్యస్తంగా ప్రకృతి వనాలు
- పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ మండల పరిధిలోని 22 గ్రామపంచాయతీలలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. ఎన్నో వివాదాలను తట్టుకుని ఏర్పాటుచేసిన.. అవి మున్నాలా ముచ్చటగానే మారాయి. కొన్ని గ్రామాలల్లో పల్లె ప్రకృతి వనాల స్థలాన్ని అటవీ శాఖ ప్రభుత్వ భూముల నుంచి స్థలాలను అందజేశారు. కానీ వాటి నిర్వహణను గాలికి వదిలేశాయి. మండలంలో నాలుగైదు గ్రామాలలో మినహా ఎక్కడ నిర్వహణ సక్రమంగా జరగడం లేదని పలువురు విమర్శిచారు.ప్రకృతి వనాల నిర్వహణకు గ్రామపంచాయతీ నుంచి వాటర్ ట్యాంక్, మల్టీపర్పస్ వర్కర్లను నియమించిన ఎవరు పట్టించుకోవడం లేదని పలువురు తెలిపారు. ఇక గ్రామ కార్యదర్శి అయితే అసలు పట్టించుకున్నట్లు కనిపించడం లేదు అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వం లక్ష్యం నీరుగారి పోతున్నదని చేప్పావచ్చు.

- అధికారుల నిర్లక్ష్యం

నెలలు తరబడి నిర్వహణ మొక్కలకు నీరు, లేకలేక మొక్కలు పూర్తిగా ఎండకు ఎండిపోవడం జరుగుతున్నాయి .పిచ్చి మొక్కలు ముళ్ళ పొదల్లోనే దర్శనమిస్తున్నాయి. ప్రకృతి వనాల చుట్టూ ఏర్పాటు చేసిన ముళ్లకంచ పూర్తిగా ధ్వంసమై పోవడంతో పశువులు సంచర పెరిగిపోయి మొక్కలు కనిపించకుండానే పోతున్నాయి. కొన్ని గ్రామపంచాయతీలలో ఊరికి దూరంలో పార్కులను ఏర్పాటు చేయడంతో అటుగా ఎవరు వెళ్లడం లేదు మరి కొన్ని గ్రామాలలోనైతే సరిపడ స్థలం లేకపోవడంతో అడవిలో ఉన్న చెట్లను నరికి పల్లె ప్రకృతి వనాలకు బోర్డులను ఏర్పాటు చేశారు. కొన్నిటికి బోర్డులు ఏర్పాటు చేయ లేదు. ఊరికి దూరంగా ఉండడంతో పల్లె ప్రకృతి వనాలపై నిగా లేకపోవడంతో ధ్వంసం అయిపోయి పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి.



> పల్లె ప్రకృతి వనాల స్థలాన్ని అటవీ శాఖ ప్రభుత్వ భూముల నుంచి స్థలాలను అందజేశారు.వాటి నిర్వహణను గాలికి వదిలేశారు. ఎవరు పట్టించుకోవడం లేదు.. ఇక గ్రామ కార్యదర్శి అయితే అసలు పట్టించుకున్నట్లు కనిపించడం లేదని పలువురు విమర్శించారు.

ప్రారంభించారు వదిలేశారు

లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలను నాయకులు, అధికారులు ప్రారంభించారు. మొదటి నుంచి గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసి తర్వాత పట్టించకపోవడంతో పాటు నిర్లక్ష్యంగా వదిలేయడంతో అధ్వానంగా కనిపిస్తున్నాయి.ఏదో మొక్కలు నాటడమో,వదిలేశామా అన్నట్లుగా నాయకులు అధికారులు వ్యవహరిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు నెలల తరబడి గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో పనులు అధ్వానంగా మారుతున్నాయి.గ్రామపంచాయతీ కార్యదర్శులను నాయకులను అడిగే నాదుడే లేకపోవడంతో.మండల ఉన్నతాధికారులు కార్యాలయకే పరిమితమై అంత బాగుందనే భ్రమలో ఉన్నట్లు కనిపిస్తున్నది.





టీఎస్ ఆర్టీసీ కార్మికుల సంరక్షణ యాత్ర పోస్టర్ విడుదల

నవతెలంగాణ- వనపర్తి

టిఎస్ ఆర్టీసీ వనపర్తి డిపో దగ్గర రవాణా రంగ కార్మికుల సంరక్షణ యాత్ర ఈనెల 5వ తేదీన వనపర్తికి చేరుకోనున్న నేపథ్యంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వనపర్తి డిపో అధ్యక్షులు జెవి స్వామి డిపో కార్యదర్శి ఏ కృష్ణయ్య ఆధ్వర్యంలో యాత్రకు సంబంధించిన పోస్టరును ఆదివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిఐటియు టౌన్ నాయకుల గోపాలకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్యాకెట్ క్యాలెండర్లను విడుదల చేసి కార్మికులకు పంపిణీ చేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ నాయకులు ఎండి ఖయ్యూం, కోశాధికారి ఏ జి కృష్ణ, ఉపాధ్యక్షులు కురుమయ్య, మహిళా కండక్టర్లు జానకి, పద్మ, కవిత, కరుణాశ్రీ, డ్రైవర్, మెకానికులు, కండక్టర్లు, కార్మికులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

నవతెలంగాణ- మిడ్జిల్

మద్యం సేవించి వాహనం నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంట ామని ఎస్సై రామ్ ల్ నాయక్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన మండలానికి చెందిన నలుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. నూతన సంవత్సర వేడుకలలో ప్రజలందరూ శాంతి యుతంగా నిర్వహించుకున్నారని తెలిపారు.

నేడే ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ -మిడ్జిల్

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీకి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరవుతున్నట్లు తహసీల్దార్ రాజీవ్ రెడ్డి, టీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు భీమ్ రాజ్ ఒకప్రకటనలో తెలిపారు. కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు భీమ్ రాజ్ తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు



నవతెలంగాణ- మిడ్జిల్

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో 2022 నుంచి 2023 సంవత్సరాలకు అడుగు పెడుతున్న సందర్భంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసుకుని ఒకరికి ఒకరు తిని పెట్టుకుని కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వాడియాల, మున్ననూర్ ,మిడ్జిల్ ,వెలుగోముల, దోనూర్ ,బోయిన్పల్లి ,మల్లాపూర్ గ్రామాలల్లో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొత్త సంవత్సరం సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాస్టర్లు యువకులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం అర్ధరాత్రి ఆత్మకూరు కె ఎస్ రత్నం ,మహేష్ గౌడ్ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు పలికారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీ షిరిడి సాయి దేవాలయం నందు ఉదయం నుంచి భక్తులు భారీగా తరలివచ్చి దర్శించుకున్నారు. దేవాలయం దగ్గర జాతర మాదిరి స్వీట్, మిఠాయిలు వ్యాపారస్తులు ఏర్పాటు చేశారు. పట్టణంలోని యువత స్వీటు దుకాణాలకు ప్రజలు తరలివచ్చి నూతన సంవత్సర కేకులను తీసుకువెళ్లారు.అదేవిధంగా గ్రామాలలో దేవాలయను దర్శించుకున్నారు, చర్చిలలో క్రైస్తవులు నూతన సంవత్సర సంబరాలు చేసుకున్నారు.

గుడిసెల భూ పోరాటంలో సంబరాలు

నవ తెలంగాణ- అమరచింత

అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని దుంపాయి కుంటలో గుడిసెల భూ పోరాటంలో మహిళలు వారు నిర్మించుకున్న తడకల గుడిసెల దగ్గర ముగ్గులతో బొడ్డెమ్మలతో ఆటపాటలు తో ఆదివారం సంబరాలు నిర్వహించారు. లబ్దిదారులు ఇల్లు లేని నిరుపేదలు 116 రోజులుగా నిరసనతో దీక్షలు చేస్తూ మాకు ఇచ్చిన పట్టాలకు పొజిషన్ హద్దులు చూపించాలని ఇంట్లో నిర్మించుకునేందుకు అందులోనే ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం ఇవ్వాలని నిరుపేదలు రాత్రి పగలు వంట వార్పు బీడీలు మిగతా పనులు అక్కడే చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రాత్రి అయితే చాలు బొడ్డెమ్మలతో కోలాటాలతో ఒక పండుగ వాతావరణం దగ్గర సంతరించుకుందని అమరచింత ప్రజలు అనుకుంటున్నారు. గుడిసెల దగ్గర ఒక కాలనీగా మారిందని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అక్కడ జీవిస్తున్న ప్రజలకు వాటర్ ట్యాంక్ ద్వారా తాగునీటి అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు లబ్దిదారులు పలువురు పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎస్ రాజు ఎన్నిక

నవతెలంగాణ -అమరచింత



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడో మహాసభలు ఖమ్మం పట్టణంలో విజయవంతంగా జరిగాయి. ఈ మూడో మహాసభల్లో అమరచింత మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు మళ్లీ రెండోసారి రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం పట్ల అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్, మండల కార్యదర్శి జి ఎస్ గోపి, మండల నాయకులు బి వెంకటేష్, ఆర్యన్ రమేష్, ఎస్ అజయ్ లు హర్షం వ్యక్తం చేశారు. ఆయన పార్టీలో చురుగ్గా పనిచేస్తూ పేద ప్రజల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తూ అనేక ఉద్యమాల పాల్గొని నిరుపేదల కోసం మనకొద్దె మాట చేపట్టిన సందర్భంగా ఆయన చేసిన సేవలకు గాను గుర్తించి రాష్ట్ర కమిటీ మళ్లీ రెండోసారి రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం పట్ల ఎస్ రాజుకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్‌రాజు మాట్లాడుతూ.నన్ను నమ్మి నాకు రాష్ట్ర కమిటీ లో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కమిటీకి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను పేద ప్రజలకు అంకితం చేస్తూ నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు అండగా ఉంటనని గుర్తుచేశారు. సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. .

శాంతి సమావేశాలు నిర్వహించాలి

- జిల్లా శాంతి సంఘం అధ్యక్షులు నరసింహా శెట్టి

నవతెలంగాణ- ఆత్మకూర్

సమాజంలో ఇప్పుడు వివిధ కలహాలతో అశాంతి నెలకున్నదని కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి వివిధ గ్రామ ,పట్టణాలలో శాంతి సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేసి సమాజ శాంతి కి కృషి చేయాలని జిల్లా శాంతి సంఘం అధ్యక్షులు నరసింహా శెట్టి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ,అదేవిధంగా యువకులు వాట్సాప్ వాడకం గురించి యువజన సంఘాలను సమావేశపరిచి వారికి వాట్సప్ ఏవిషయాలు వినియోగించాలి అనే విషయాలను కూలకుషంగా వివరించాలని తెలిపారు.గ్రామ, పట్టణాలలో న్యాయ సేవాధికార నంస్థ ద్వారా న్యాయవిజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. సమావేశాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరైనట్లు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా అయ్యన్న జన్మదిన వేడుక

నవతెలంగాణ- కొత్తకోట

కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన 11వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అయ్యన్న జన్మదిన వేడుకలు బెడ బుడగ జంగం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం 14 వ వార్డు కౌన్సిలర్ పద్మ నివాసంలో అయ్యన్నను కలుసుకొని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం స్థానిక సంఘం మండల అధ్యక్షుడు రాజు, స్థానిక అధ్యక్షుడు ఎల్లప్ప, ఉపాధ్యక్షుడు గణేష్, శంకర్, జంగిర్ బాబు, శంకర్, పాల్గొన్నారు.



వనపర్తి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- మంత్రికి ఘన సన్మానం
- రాష్ట్రంలో వనపర్తి జిల్లాను అగ్రభాగంలో నిలపాలి : జిల్లా ఎస్పీ కె,అపూర్వరావు
- జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- విధి నిర్వహణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచన
- ప్రజల్లో పోలీసులపై ఉన్న గౌరవాన్ని మరింత పెంచాలి





నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె అపూర్వరావును వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి వార్డు కౌన్సిలర్లు, బువనేశ్వరి శ్యాం కుమార్, పాకనాటి కృష్ణ, బండార్ కృష్ణ, లక్ష్మి, నారాయణలు ఆదివారం కలిసి పూల బొకేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వనపర్తి : మంచి పనితీరు, శాంతి భద్రతల పరిరక్షణలో మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తూ జిల్లా పోలీసు శాఖను తెలంగాణ రాష్ట్రంలో అగ్రభాగంలో నిలపాలని జిల్లా ఎస్పీ కె,అపూర్వరావు పోలీసు అధికారులకు సూచించారు. నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేక్ కట్ చేసి పోలీసు అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 2022 సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో చాలా మార్పు తెచ్చిందని, పోలీసుశాఖ పట్ల ప్రజలలో చాలా గౌరవం ఉన్నదని ఆ గౌరవాన్ని నిలిపే విధంగా విధి నిర్వహణ చేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడడం లక్ష్యంగా, వారు కోవిడ్ బారిన పడకుండా చేయగలిగామని ఆమె చెప్పారు. పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని, ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిత్యం యోగా లాంటి ఆరోగ్య సూత్రాలను పాటించాలని, మన ఉద్యోగాన్ని మనం ఎంత ప్రేమిస్తున్నామో అదే పద్ధతిలో జాగ్రత్తగా విధి నిర్వహణ చేసుకోవాలన్నారు. తెలంగాణ జిల్లాల్లో దాదాపు అన్ని ప్రాంతాలలో వనపర్తి జిల్లాకు సంబంధించిన పోలీసు అధికారులు విధి నిర్వహణ చేస్తున్నారని ఇది జిల్లాకు ఎంతో గర్వకారణమని ఆమె అభినందించారు. 2023లో మరింత సమిష్టిగా పనిచేస్తూ మంచి ఫలితాలు, విజయలను సాధిస్తూ జిల్లా పోలీసుల గౌరవం పెంచే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి ఆనంద్ రెడ్డి కుమార్, వనపర్తి సీఐ ప్రవీణ్ కుమార్, కొత్తకోట సీఐ శ్రీనివాసురెడ్డి, ఆత్మకూరు సిఐ రత్నం, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వెంకట్, జగన్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై జెలేందర్ రెడ్డి, జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు, పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, ఎస్పీ పీఆర్వో, రాజగౌడ్, తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీరంగాపూర్ : వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి తాటిపాముల బీఆర్ఎస్ పార్టీ నాయకులు నూతన ఆంగ్ల సంవత్స శుభాకాంక్షలు తెలిపి మంత్రిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ హయాంలోనే, వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నదన్నారు. ఈ నూతన సంవత్సరంలో కూడా మరింత అభివృద్ధి చేస్తారని తాటిపాముల నాయకులు తెలిపారు. కాలంతో పోటీ పడుతూ,మీరు మెరుపు వేగంతో చేసే అభివృద్ధి యజ్ఞంలో మేము కూడా ఎల్లప్పుడూ మీకు అండగా,తోడుగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వనపర్తి జిల్లా మీడియా సెల్ కన్వీనర్ దాడి యోగానందరెడ్డి,వనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.ఏ లతీఫ్, టీఆర్ఎస్ నాయకులు గంధం విష్ణు,చింతకుంట రంగ,చెన్నయ్య, కురుమన్నలక్ష్మణ్,ఆంజనేయులు,శ్రీరంగాపూర్ పట్టణ బీఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

పెబ్బేరు : నూతన సంవత్సరం సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించినట్టు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి తెలిపారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరికి మంచి జరగాలని,అందరూ కలిసికట్టుగా ఉండి పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగం కావాలని, అందరూ నిండు నూరేళ్ల ఆయుష్షు,ఆరోగ్యాలతో జీవించాలని కోరారు.



పెబ్బేరులో..



వనపర్తిలో..



ఆత్మకూరులో..

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ -కందనూలు

గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాకేంద్రంలో సమావేశంలో మాట్లాడుతూ.. సక్రమంగా వేతనాలు అందకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారి జీవనం గడవాలంటే అప్పులు తీసుకొని బతకాల్సిన పరిస్థితి ఉందన్నారు ఒక వైపు మల్టీపర్పస్ పేరుతో వెట్టి చాకిరి చేపించుకుంటూ సక్రమంగా వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు వర్కర్ల వేతనాలకు డబ్బులు ఇస్తే స్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధి పేరుతో ఆ డబ్బులను వాడుకుంటున్నారన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, రాములు, రాజేష్ పాల్గొన్నారు

సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించాలి

నవతెలంగాణ -కోడేరు

జనవరి 3 న సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని బహుజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిసోమనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో మరియు ప్రైవేట్ పాఠశాలలో మరియు ప్రభుత్వ ఆఫీసుల్లో నిర్వహించేలా ప్రభుత్వం జీవో జారీ చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీలో సర్పంచులు సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించాలన్నారు.

సంక్షేమ పథకాలే
బీఆర్ఎస్ గెలుపుకు వారదులు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న గోలీ శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ -వెల్దండ

2023లో జరిగే శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు సంక్షేమ పథకాలే వారదులు గా నిలుస్తాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ గెలుపు కారణమవుతాయని అన్నారు. 2023లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ సమావేశంలో సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ , పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్ , బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో
రైతు మృతి కేసు నమోదు

- ఏఎస్ఐ సుధీర్ కుమార్



నవతెలంగాణ-తెలకపల్లి

పాముకాటుతో రైతుమృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానికులు, ఏఎస్ఐ సుధీర్‌కుమార్ అందించిన వివరాల ప్రకారం మండలంలోని గోల గుండం గ్రామానికి చెందినరైతు కడెం చిన్నయ్య (55) ఆదివారం తన వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా పాముకాటు వేసిందని వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తుల సాయంతో చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూలు జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏఎస్ఐ సుధీర్‌కుమార్ తెలిపారు. భార్య తిరుపతమ్మ ఇచ్చి న ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సుధీ ర్ కుమార్‌తెలిపారు. రైతుమృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- పాఠశాలలో ముగ్గుల పోటీలు
- పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు

నవతెలంగాణ - ఊరుకొండ

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని.. చిన్ననాటి నుండి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకట బాల్ రామయ్య హై స్కూల్ లో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విభిన్నమైన రంగవల్లులు వేసి.. చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని.. మంచి పనులు చేయడం చిన్ననాటి నుండే నేర్చుకోవాలని.. మనం చేసే పని మనకు మన కుటుంబానికి.. సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. పాఠశాలలో ఎక్కడ కని విని ఎరుగని రీతిలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం మా పాఠశాల ప్రత్యేక మన్నారు. విద్యార్థినిలు చదువుతో పాటు నిత్య జీవితంలో వారికి ఉపయోగపడే విధంగా వినూత్న కార్యక్రమాలు అర్థమయ్యే రీతిలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది అని ఆయన అన్నారు. పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. జీవితంలో నిత్యనూతనంగా అన్ని నేర్చుకుంటూ ముందుకు సాగాలని, కాలాన్ని వృథా చేసేవారు ఏమి సాదించలేరని విద్యార్థులకు తెలిపారు. కాలం ఎంతో విలువైనదని.. మనం దానిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. నూతన సంవత్సరంలో భాగంగా ముగ్గుల పోటీలు, సాంస్కృతిక పోటీలతో విద్యార్థులు అలరించడం హర్షదయకమన్నారు. కార్యక్రమం అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తంగచెన్, పాఠశాల డైరెక్టర్ గౌరవ శ్రీ సామల గీత, ఉపాధ్యాయ బృందం మరియు యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



యాత్ర పోస్టర్ విడుదల



బిజినేపల్లి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 25లక్షల మంది కార్మికుల పరిరక్షణకోసం సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పొదిల రామయ్య, కురుమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని సల్కర్‌పేటలో ఆటో అడ్డాల దగ్గర యాత్ర పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనవరి 3న ఖమ్మంలో ప్రారంభమై జనవరి 11న సంగారెడ్డిలో యాత్ర ముగింపు ఉంటుందన్నారు. రవాణా రంగ కార్మికుల సంక్షే మ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలన్నారు. మోటార్ వాహనచట్టం 2019ని సవరణలు చేయాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌ధరలు తగ్గించాలన్నారు. పెంచిన ఓవర్‌లోడ్ పెనాల్టీలు తగ్గించాలన్నారు. హైవేలపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల ఎత్తును తగ్గించాలని, కార్మికులు కోరిన చోట అడ్డాలు, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 5న జిల్లా కేంద్రంలో ర్యాలీ అనంతరం సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామచంద్రి, మల్లయ్య ఆనంద్, శివ, పర్వతాలు, మహేష్, కృష్ణ, రమేష్, ఉపేందర్, నాగేష్, మహేష్, భరత్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కందనూలులో..



తిమ్మాజిపేటలో..

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో జరిగినటువంటి నూతన సంవత్సర వేడుకల్లో ఎస్పీ కె మనోహర్ పాల్గొని నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సీహెచ్ రామేశ్వర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ భరత్, ఏఎస్ఐ గుణవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సరం సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, చిన్నారులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఊరుకొండ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు గువ్వ వరప్రసాద్ నేతాజీ చౌక్ వద్ద కేక్‌కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో గుమ్మకొండ శివ,గని, పండు, నవీన్, చిరం జీవి, నితిన్, ప్రేమ్ కుమార్, బబ్లు, ధమాక శివ, యువ కులు, చిన్నారులు తదిరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మం డలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర సందర్భంగా దేవాలయాలు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు పూజలు చేశారు. అలాగే మండలంలో పలు గ్రా మాల్లో నూతన సంవత్సర వేడుకలను శనివారం అర్ధరాత్రి వరకు ప్రధాన వీధులలో కేక్ కట్ చేసి నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఆదివారం ఉదయం గ్రామాల్లో ఉన్న ఆలయాలు, చర్చిలకు ప్రజలు తరలి వెళ్లి పూజలు ప్రార్ధనలు చేశారు. మండల కేంద్రంలో ఉన్న హెూలీ శాలెం చర్చికి అధిక సంఖ్యలో వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సంఘాల పాస్టర్ నవీన్ కుమార్ భక్తులకు నూతన సంవత్సర ప్రత్యేక సందేశం అందించారు.



ఊరుకొండలో..

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

- సావిత్రిబాయి ఆశయాలను కొనసాగించాలి
- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య



నవ తెలంగాణ- కందనూలు

అంటరానితనం కులవివక్ష వల్ల చదువుకు నోచుకోని బడుగుబలహీన వర్గాల మహిళలకు పూర్వకాలంలోనే చదువు చెప్పి సమసమాజ మార్పునకు కృషిచేసిన ఆధునిక భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఎస్ఆర్ హైస్కూల్‌లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కవిసమ్మేళనం నిర్వహించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి వహీద్‌ఖాన్ సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కవిసమ్మే ళనం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ కృష్ణయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం రాకముందే తన భర్త మహాత్మాజ్యోతిరావు పూలేతో కలిసి మహారాష్ట్ర పూనేలో 1848లోనే పాఠశాలలు స్థాపించిన మహనీయురాలని అన్నారు. ఫూడల్ వ్యవస్థలో మహిళలకు చదువులు వద్దని మహిళలను బయటకు రానీయని పరిస్థి తులలో ఆనాడే మహాత్మా జోతిరావుపూలే సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి ఆమెనే ఉపా ధ్యాయురాలుగా తీర్చిదిద్దారని వివరించారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమమూర్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్, ఈశ్వరమ్మ, సువర్ధ, కల్వకోల్ మద్దిలేటి,ముచ్చర్ల దినకర్, ఎదిరెపల్లి కాశన్న, దేవదానం, రఘు రాములుగౌడ్, గన్నోజు గోపాలచారి, ఇద్రీస్, శ్రీనివాసాచారి, ప్రభాకర్, దేవరపాగ కృష్ణయ్య,యడవల్లి నాగరాజు, గౌస్‌పాష పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ అభివృద్ధి దిశగా అడుగులు

- సర్పంచ్ దండోత్కర్ అనితనాగోజి.



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ పేట గ్రామపంచాయతీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నఅని.. సర్పంచ్ దండోత్కర్ అనితనాగోజి అన్నారు. సోమవారం స్థానిక సర్పంచ్ నవతెలంగాణతో మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న బొడ్రాయి పునప్రతిష్ఠ, కోట మైసమ్మ మరియు గ్రామదేవతల పండుగలను గ్రామస్తులందరి సహకారంతో విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. సొంత నిధులతో మాత మరియు పోచమ్మ దేవతల గుడి గోపురాలు, ప్రహరీ నిర్మించుకున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా మారుపాకుల ఆంజనేయులు సొంత నిధులతో నాగులదేవతల ప్రహరీ నిర్మించుకున్నామని వివరించారు. ఛత్రపతిశివాజీ విగ్రహాన్ని అంగరంగ వైభవంగా దాతలసహకారంతో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని దాతల సహకారంతో విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నామని వివరించారు. సుమారు రూ. 26లక్షలతో ఠాగూర్ తాండ మరియు ఊరుకొండపేటలో సీసీ రోడ్లను నిర్మించుకున్నామని పేర్కొన్నారు. రూ. 10లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలను నిర్మించుకున్నామని, గ్రామ ప్రజల ఆరోగ్య దృష్ట్యా "పల్లె దవాఖాన"కు శంకుస్థాపనతో పాటు 80శాతం పనులను పూర్తి చేసుకున్నామన్నారు. మనఊరు - మనబడి కార్యక్రమంలో భాగంగా సుమారు రూ. 60 లక్షలతో పాఠశాలలో ప్రహరీ, డైనింగ్‌హాల్, వంటగది, మరుగుదొడ్లు, క్రీడాప్రాంగణం మరియు వివిధఅభివృద్ధి పనులను 75శాతం పూర్తిచేశామని చెప్పారు. శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆల యం చుట్టు సీసీ రోడ్డు మరియు మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభిం చుకున్నామని వివరించారు. రాబోయే కాలంలో గ్రామపంచాయతీని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా భావించి ముందుకెళ్తున్నామని.. ప్రతిఒక్కరూ సహా య సహకారాలు అందించి.. గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు.

విద్యార్థుల అన్నదానం..



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకట బాల్ రామయ్య ఉన్నత పాఠశాల విద్యార్థులు.. నిరుపేద ప్రజలకు తమవంతు సహాయ సహకారాలు అందించి సేవ చేయడమే లక్ష్యంగా భావించి నూతన సంవత్సరాన్ని పుష్కరించుకొని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో కొంతమంది నిరుపేదలకు అన్నదానం చేసి చిన్నతనంలోనే సేవా గుణాన్ని అలవర్చుకు న్నారు. శ్రీ వెంకట బాల్ రామయ్య ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు శ్రీహరి, రామ్ చరణ్, రామ్ కోటి తదితర విద్యార్థులతో కలిసి పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు సూచనలు సలహాల మేరకు.. తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయుల సహకారంతో అన్నదానం కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఎంతోమంది బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలు ఒక్కపూట అన్నం లేని దుస్థితిలో ఉన్నవారికి.. తమ వంతు ఉడుత భక్తిగా సాయం చేయాలని ధృఢ సంకల్పంతో సోమవారం ఆంజనేయస్వామి దేవాలయంలో 40 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తంగచెన్, డైరెక్టర్ గీత, ఉపాధ్యాయులు సాయికుమార్, గీత, రాము, పదవ తరగతి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన జంగయ్య యాదవ్

నవ తెలంగాణ -వెల్దండ

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను జీవుడ యాదవ సంఘం అధ్యక్షుడు జక్కుల జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని పుష్ప కుచ్చులు అందజేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అభివృద్ధికి మరిన్ని నిధులు విడుదల చేసి మండలాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి పథంలో నడిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను కోరారు.



నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతా



నవతెలంగాణ- వంగూరు

అచ్చంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచు తానని నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. ఆదివారం మండలంలోని నిజాంబాద్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ సురేష్ మాతృమూర్తి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరంసమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత30 సంవత్సరాల నుండి అచ్చంపేట నియో జకవర్గంలోని ప్రజలకు వివిధ సేవలు అందించిన ఘనత తనదేనని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలోని మండలాలవారీగా అభి వృద్ధి చేయడంతో ముందంజలో ఉండి తనవంతు కృషిచేస్తానని వారు పేర్కొ న్నారు. ఎవరికి కూడా పదవులు శాశ్వతం కాదని ప్రజలతో మమే కమై ప్ర జల సమస్యలపై స్పందిస్తూ సమస్యలను పరిష్కరించడంలో చేదోడు వాదోడుగా ఉంటున్నటువంటి నాయకులను ప్రజలు గుర్తిస్తారని వారు సూచిం చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, నారాయణరావు, అరవింద్‌రెడ్డి, కేటీఆర్ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు అంకుసురేందర్, రామచంద్రయ్య, శ్రీనివా సులు, భీమయ్య తదితరులు ఉన్నారు.

నేడు లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రారంభం

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



నారాయణపేట జిల్లా కోర్టులో నేడు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రారంభిస్తున్నట్లు జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి న్యాయవాదులు అందరూ హాజరుకా వాలని కోరారు. పేదలకు ఉచితంగా న్యాయ సేవ అందించేందుకు జిల్లాకు ఒక న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సావిత్రిబాయి, జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణ కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ -నర్వ



మండల పరిధిలోని రాయికోడులో సావిత్రిబాయి , జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. జ్యోతిరావు పూలే జయంతి వరకు విగ్రహాలను ఏర్పాటుచేసేందుకు తీర్మానించారు. విగ్రహ నిర్మాణ కమిటీ గౌరవాధ్యక్షుడిగా మల్లన్కోటి శంకర్, అధ్యక్షుడిగా మ్యాతారి గోపాల్, ఉపాధ్యక్షుడిగా కందుకూరి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా మ్యాతారి రామకృష్ణ, ముఖ్య సలహాదారులుగా మ్యాతారి చిన్న హంన్మతు, మ్యాతారి కుమ్మరి ఎల్లప్ప, మ్యాతారి బాలకృష్ణ, దండు హనుమంతు, సహాయకార్యదర్శులుగా నౌసు వెంకటయ్య జీన్గరాల పరిమల్లేష్, ముఖ్య కార్యదర్శులుగా బాయికాడి భీమేష్, మేస్త్రి, జీన్గరాల చెన్నప్ప, మ్యాతారి పురుషోత్తం మేస్త్రి, మ్యాతారి రాము మేస్త్రీ, కార్యనిర్వాహక సభ్యుడిగా రాము, శివశంకర్, అనిల్, కు రుమూర్తి, రమేష్, అనిల్, అంజిను ఎన్నుకున్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా వర్కూరు రాజు



నవతెలంగాణ -మాగనూర్

మాగనూరు మండల ప్రెష్ క్లబ్ అధ్యక్షుడిగా వర్కూరు రాజుని ఆదివారం మండల కేంద్రంలోని ఏకగ్రీవంగా ఎన్నుకోఎన్నుకున్నారు. ఈ యొక్క ఎన్నికలు గౌరవ అధ్యక్షుడు సీనియర్ రిపోర్టర్ జీ ప్రహ్లాద్ రెడ్డి వారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి శంకర్ (ఆంధ్రప్రభ), వర్కూరు అశోక్ కుమార్ (ప్రజా పక్షం), ప్రధాన కార్యదర్శిగా యు.అశోక్‌కుమార్ (నవతెలంగాణ), సహకార దర్శిగా ఆంజనేయులు (సూర్య) కో-శాధికారిగా చంద్రశేఖర్ గౌడ్ (మన తెలంగాణ) కార్యవర్గ సభ్యులుగా కథలప్ప (వెలుగు), రాము (నమస్తే తెలంగాణ) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులను శాలువా పూలమాలతో సన్మానించారు.

మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ -ధరూర్

ఈనెల 6,7,8,9వరకు కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో జరగబోయే జాతీయ మహాసభ లను ప్రజలందరూ జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి నర్మద కోరారు. ఆదివారం ఐద్వా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఐద్వా జెండా ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిం చారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి నర్మద మాట్లాడుతూ.. ఈ నూతన సంవత్సరంలోనైనా మహిళలపై జరుగుతున్న హింసను, దాడులను, హత్యలు అత్యాచారాలను, లైంగిక, వరకట్నం వేధింపులను అరికట్టాలని మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. మహిళలకు సమాన పనికి సమాన హక్కు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఒంటరి, వితంతు, వృద్ధాప్య వికలాంగుల మహిళలకు పింఛన్ ఇవ్వాలని డబల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో ఎన్‌సీఆర్‌బీ లెక్కల ప్రకారం మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యావని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు సరైన రీతిలో కృషి చేయడం లేదని వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం సీటీంలను పెంచి మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుపట్టుగా నిలవాలని అదేవిధంగా అనేక మంది మహిళలకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. మహిళల పై వివక్ష అనేక గ్రామాల్లో పట్టణాలలో విపరీతంగా కొనసాగుతుందని నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న మహిళా సమస్యలపై అఖిల భారత మహాసభలో చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు నిర్ణయిస్తారని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు సంధ్య, పద్మ, నర్సమ్మ, రేణుక, శారదా పాల్గొన్నారు.

పట్టణ హమాలి యూనియన్ నూతన కమిటీ ఎన్నిక




నవతెలంగాణ -ధరూర్

జిల్లా కేంద్రంలోని ఆదివారం పట్టణ హమాలి యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ. వెంకటస్వామి, మజ్జిగ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా నరసింహులు, కో-శాధికారిగా తిరుపతన్న, ఉపాధ్యక్షుడిగా బాలకృష్ణ, రఘుసహాయ కార్యదర్శులుగా అంజి, రామకృష్ణ కమిటీ సభ్యులుగా వీరేష్, నరసింహులు, నరేష్‌ను ఎన్నుకున్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ.. కార్మికులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హమాలి కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అడ్డాలకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. హమాలీలందరూ ఐక్యంగా పోరాటం చేసి సాధించుకోవాలని అన్నారు.

రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా ఉడుముల గిద్ద గోపాల్

నవతెలంగాణ మరికల్



ఖమ్మంలో మూడు రోజులపాటు జరిగిన రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్మిక సంఘం మహాసభలో నారాయణపేట జిల్లాకు రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్మిక సంఘం కార్యదర్శి ఉడుమలగిద్ద గోపాలను, రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట కొండ బాలప్పను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. మరికల్ భూ సంరక్షణ కమిటీ సభ్యులు గోవర్ధన్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో మూడు రోజులపాటు జరిగిన సభల్లో మరికల్ పేద రైతుల గురించి మాట్లాడినందుకు ఆయన గోపాల్ అన్న గారిని అభినందించారు. అనంతరం మరికల్ భూ బాధితులు ఐక్యమ త్యం తో 2022 సంవత్సరంలో భూములు కాపాడు ఉన్నా మని, 2023లో పట్టాపాస్ పుస్తకాలు సాధించుకుందామన్నారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షుడు రాజమల్లేష్, బి మల్లేష్, జి సుదర్శన్, రాజమల్లప్ప, రఘు, పి రాములు కమిటీ సభ్యులు అభినందించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నారాయణపేట టౌన్‌లో..



నారాయణపేటలో..

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆదివారం నూతన 2023 సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐల ఆధ్వర్యంలో ఎస్పి ఎన్. వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి మిఠాయిలు ఒకరికొకరు పంచుకున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఎస్పి ఎన్. వెంకటేశ్వర్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష, జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సిఐ,ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నవ తెలంగాణ- అలంపూర్

పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో నూతన సంవత్సరం 2023ను ఆహ్వానిస్తూ గతనాలుగు రోజులుగా వింటర్ ఫెస్ట్ వేడుకలను కర్టన్ రైజర్స్, ఇంగ్లీష్ నైట్, ఫన్‌గేమ్స్, తదితర కార్యక్రమాలను ఆహ్లాదంగా నిర్వహించారు. డిసెంబర్ 31 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ విద్యార్థు లు వినోదాత్మకమైన డ్యాన్సులు, స్కిట్‌లు, పాటలతో అలరించారు. 12 గం టల సమయం కాగానే బాణాసంచా పేల్చి విద్యార్థులు, ఉపాధ్యాయులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం "ఫైర్ క్యాంప్" చుట్టూ విద్యార్థిని విద్యార్థులు డ్యాన్సులు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పి నాగలక్ష్మి, డైరెక్టర్ కె యస్‌వీ రవిప్రకాశ్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పేరెం ట్స్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా, ఆకర్షణీయంగా నిర్వహించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

నవ తెలంగాణ- ఉట్కూర్

కొత్త సంవత్సరానికి కోటి ఆశలతో ఉట్కూరు మండలంలో ప్రజలు స్వాగతం పలుకుతూ నూతన సంవత్సరం సంబరాలు కేక్‌కట్ చేసుకుని ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం సుఖసంతోషాలతో అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఒకరికి ఒకరు విశేష్ చెప్పుకుంటూ నూతన సంవత్సరం సంబరాలు చేసుకున్నారు.

నవ తెలంగాణ- గట్టు

మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ విజయకుమార్ ఈ 2023వ నూతన సంవత్సరంలో మీరు, మీ కుటుంబసభ్యులందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సామరస్యాలతో, ఆర్థికంగా, సామా జికంగా, సాంఘికంగా, పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరికి పేరుపేరున నా హృదయపూర్వక మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎంపీపీ విజయం కుమార్ కోరారు.



గట్టులో..



అలంపూర్‌లో..



అలంపూర్‌లో..

యువకమండలి నూతన అధ్యక్షుడిగాపెంట మీది రవికిరణ్



నవతెలంగాణ- మరికల్

మండల కేంద్రంలో యువకమండలి నూతన కార్యవర్గ సభ్యుడు ఆది వారం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువక మండలి నూతన అధ్యక్షుడిగా పెంట మీది రవికిరణ్, ప్రధాన కార్యదర్శిగా కె రాఘవేందర్, ఉపాధ్యక్షుడిగా కుసూరు రవి, అంజప్ప, కో-శా ధికారులుగా శివరాజ్, పి నవీన్, సంయుక్త కార్యదర్శులుగా రాజశే ఖర్, కుమ్మరి రాజు, క్రీడా కార్యదర్శిగా చిన్నయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా పి అశోక్, ఎస్ శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా యువక మండలి అధ్యక్షు డు రవి కిరణ్ మాట్లాడుతూ.. మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నా యకుల సలహాలు తీసుకుంటూ, యువక మండలి అభివృద్ధికోసం, పాటు పడుతూ స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొని గ్రామాభివృద్ధికోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువక మండలి కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు, మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ- ధరూర్

ఆదివారం ఉదయం కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని 2023 కొత్త సంవత్సరం సందర్భంగా వీఐపీ బ్రేక్ సమయంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు శ్రీమతి బండ్లజ్యోతి కృష్ణ మోహన్‌రెడ్డి వారి కు మారుడు సాయిసాకేత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ దర్శించుకున్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే దంపతులకు, చైర్మన్ కేశవ్‌కి రంగనాయకుల మండపంలో స్వామివారి చిత్రపటం తీర్థప్ర సాదాలతో వారిని ఘనంగా సత్కరించారు. వారి దర్శనం అనంతరం స్వామివారి సన్నిధిలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గద్వాల నియోజకవర్గం ప్రజాలందరికీ నూ తన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జములమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ కమ్మరిరాము బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గోనెగండ్ల జగదీ ష్, బీ వీరేష్, వడ్డేకృష్ణస్వామి, నర్సింహ, ఆచారి తదితరులు ఉన్నారు.

ఘనంగా మా రోజు వీరన్న జయంతి



నవతెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలో కులవర్గ పోరాట సిద్ధాంత కర్త విప్లవోద్యమా రథసారథి సీపీయూ ఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి నిర్మాత దళిత బహుజన జనత ప్రజాస్వామిక విప్లవ దిక్సూచి ఇండియన్ మావో మరోజు వీరన్న 61 వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ వీరన్న చిన్నతనంలోనే జరుగుతున్న దోపిడిని చూసి చలించేవాడు వీరన్న బండ రామారం శ్రీనివాస్ రెడ్డి అరాచకాలపై ఊరు తిరగబడింది అనే నాటికను వేసినాడు అప్పట్నుండే వీరన్న సమాజంలో మార్పు కావాలంటే కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే మార్గమని పీడీఎస్‌యూలో చేరినాడు పీడీఎస్‌యూ కార్యకర్త నుండి రాష్ట్రస్థాయి నేతగా పీడీఎస్‌యూ వీరన్నగా పేరు తెచ్చుకున్నాడు. ఆ తరువాత దళితులపై జరు గుతున్న దాడులను అధ్యయనం చేయటం మరియు ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఎందుకు విప్లవం రావట్లేదని దానికి దాని ప్రశ్న వేసుకున్నాడు. ఆ తర్వాత కారంచేడు, చుండూరు, వేంపేట సంఘటనలను చూసిన తర్వాత మారోజు వీ రన్న చలించిపోయి ఇంకా లోతుగా అధ్యయనం చేయడం జరిగింది. ఈ దేశంలో వర్గ దోపిడితోపాటు కుల దోపిడీ ఉన్నదని గ్రహించని కమ్యూనిస్టు పార్టీ నాయకులు చైనాలో సిద్ధాంతాన్ని మక్కికి మక్కి చెప్పినట్లు ఇండియాలో అమలు చేయాలని చూశారు. కానీ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆనాడే కమ్యూనిస్టు పార్టీ నాయకులకు ఒక సూటి ప్రశ్న వేశారు. ఈ దేశంలో కుల పోరాటం చేయకుండా కేవలం వర్గ పోరాటం ద్వారానే విప్లవం వస్తుందని అనుకోవడం మీ అవివేకం మాత్రమే కాబట్టి మారోజు వీరన్న అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే సిద్ధాంతాలను అధ్యయనం చేసి ఈ దేశంలో కులవర్గ పోరాటాల ద్వారానే విప్లవం విజయవంతం అయితదని కామ్రేడ్ మారోజు వీరన్న పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తిని స్థాపించి "ఇండియాలో ఏం చేయాలి" అనే సిద్ధాంతాన్ని రాయడం జరిగింది. ఈ సిద్ధాంత ద్వారానే ఈ దేశంలో ఉన్నటువంటి ప్రతి కులానికి రాజ్యాధికారం దక్కుతుందని ఆనాడే మారోజు వీరన్న లంబాడి హక్కుల పోరా సమితిని ఏర్పాటుచేసి మా తండాలో మా రాజ్యం నినాదం ఇచ్చారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి నిర్మాణం చేసి మా గూడెంలో మా రాజ్యం నినాదం ఇచ్చినాడు ఇలా చాకలి హక్కుల పోరాట సమితి, ఎరుకల హక్కులపోరాట సమితి, గౌడజన హక్కుల పోరాట సమితి, మాదిగ హక్కుల పోరాట సమితి, మాల హక్కుల పోరాట సమితి, ఇలా ఎన్నో కుల సంఘాలను నిర్మాణం చేసి ఏ కులానికి ఆ కులం ఉద్భవించి అన్ని కులాలు ఏకమై రాజ్యాధికారం సాధించు కోవాలని అప్పుడే మారోజు వీరన్న కలలుగన్న దళిత బహుజన జనతా ప్రజాస్వామిక విప్లవం విజయవంతం అవుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సీపీయూఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి మిద్దె రాములు, ఆడజన సమాఖ్య నాగర్‌కర్నూల్ జిల్లా నాయ కురాలు రేణుకక్కా, కొల్లాపూర్ నియోజకవర్గం కమిటీ కార్యదర్శి రాములు, ఆలిండియా ఎరుకలి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కూరాకుల శ్రీని వాస్, బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డం విజయ్, బూరుగపల్లి కృష్ణన్న యాదవ్, స్టేట్ ప్రెసిడెంట్ బీసీ సంఘం కూరాకుల శ్రీనివాస్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు గూట విజయ్, ఎమ్మార్పీఎస్ స్టేట్ కన్వీనర్ వంగూర్ రేణుక, పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొమ్ము రాములు, నియోజకవర్గ కార్యదర్శి పడిగా వెంకటేష్, రాములు, రేవల్లి, బాచి, ఆదిరాల వెంకటయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు.